క్లుప్తంగా

సైబర్ క్రైమ్‌పై అవగాహన



మహదేవపూర్: మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలోని విద్యార్థినులకు స్థానిక పోలీస్‌లు బుధవారం సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగితే నిరాకరించాలని సూచించారు. సోషల్ మీడియా ఆప్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా దేవేందర్



కాటారం: కాంగ్రెస్ పార్టీ చింతకాని గ్రామ యూత్ అధ్యక్షుడిగా దీకొండ దేవేందర్ నియమించినట్లు డీసీసీ కార్యదర్శి కోసరి భాస్కర్, సర్పంచ్ ఫిరోజ్‌ఖాన్‌బాబా, సీనియర్ నాయకుడు బాంపెల్లి రాజేందర్ బుధవారం తెలిపారు. మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి శ్రీధర్‌బాబు, యూత్ నాయకులు శ్రీనుబాబు ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఈ మేరకు దేవేందర్‌ను అభినందించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు యూత్‌ను ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని తెలిపారు.

ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్‌గా వెంకట్రావు



మొగుళ్లపల్లి: మండంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన పిన్నింటి వెంకట్రావు ఏనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. మూడవ సారి డైరెక్టర్‌గా వెంకట్రావు ఎన్నిక కావడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీచైర్ పర్సన్ గండ్ర జ్యోతికి వెంకట్రావు కృతజ్ఞతలు తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణ

మొగుళ్లపల్లి: మండలంలోని కొర్కిశాల గ్రామంలో గల మోడల్ స్కూల్‌లోని ఆరో తరగతి 2023–24 విద్యా సంవత్సరం ప్రవేశాలకు, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ హైమావతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 16న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. పూర్తి సమాచారం కోసం 95732 07645, 90303 67240, 99488 01256 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

వనదేవతలకు ఎమ్మెల్యే పూజలు



ఎస్ఎస్‌తాడ్వాయి: రాహుల్‌గాంధీ జోడో పాదయాత్ర విజయవంతమైన సందర్భంగా వనదేవతలకు ప్రత్యేక పూజలు చేసినట్లు ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. బుధవారం మేడారంలోని సమ్మక్క–సారలమ్మ వన దేవతలను దర్శించుకున్న ఆమె మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా అమ్మవార్ల బంగారం, చీరెను ఎమ్మెల్యే సీతక్కకు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ఎండోమెంట్ ఈఓ రాజేంద్రం, సూపరింటెండెంట్ క్రాంతికుమార్ అందజేశారు. టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, జిల్లా సీనియర్ నాయకుడు బొల్లు దేవేందర్, మండల అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర పాల్గొన్నారు.

స్థల పరిశీలన

మహాముత్తారం: మండలంలోని వజినపల్లిలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణంతో పాటు అంబేడ్కర్ కమిటీ హాల్ కోసం రెవెన్యూ అధికారులు 10 గుంటల భూమిని పరిశీలించి హద్దులు ఏర్పాటు చేశారు. సంబంధిత పత్రాలను సర్పంచ్ గోక సర్దలతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ రమేష్, ఉపసర్పంచ్ దేవారాజు, వార్డు సభ్యులు కేదారి, కారోబార్ సాంబయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ ధ్యేయం

భూపాలపల్లి రూరల్: ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం భూపాలపల్లి మండలంలోని గుడాడ్‌పల్లి గ్రామంలో సర్పంచ్ ఉడుత లక్ష్మితో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అనిల్‌కుమార్, ఎంపీఓ నాగరాజు, మాజీ సర్పంచ్ ఉడుత ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ శోభ

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినిగం చేసుకోవాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్, మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ అన్నారు. మండలంలోని జూకల్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి చూపు నివారణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, ఏపీఎం మంజుల, సీసీ రమాదేవి, స్థానిక సర్పంచ్ పుట్టపాక మహేందర్, వైద్యులు మౌనిక, జ్యోత్స్న, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలలో..

పార్టీ బలోపేతానికి పాటుపడాలి

టేకుమట్ల: బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని మాజీ ఎంపీ బూర నర్సయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతానికి బూత్‌స్థాయి కమిటీలే కీలకమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవినీతిని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కి, అప్పుల పాలు చేసిన ఘనత కేవలం కేసీఆర్‌దేనని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు గమనించి అవినీతి పాలనకు చరమగీతం పాడి, తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యుగదీశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిశీధర్‌రెడ్డి, ఎరుకల గణపతి, పార్లమెంట్ కో కన్వీనర్ చాడ రఘునాద్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న, చదువు రాంచంద్రారెడ్డి, చందుపట్ల సునీల్‌రెడ్డి, ఉదయ్‌ప్రతాప్, బీజేవైఎం మండల అధ్యక్షుడు కొలుగూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

మండల కమిటీ ఎన్నిక

టేకుమట్ల(గోరికొత్తపల్లి): గోరికొత్తపల్లి తాపీ మేస్త్రీ నూతన మండల కమిటీని బుధవారం జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మామిడాల సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ వివరాలను వెల్లడించారు. అధ్యక్షుడిగా పసుల రాకేష్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మ రాజు, సహాయ కార్యదర్శిగా ఎంజాల సురేష్, ఉపాధ్యక్షులుగా క్యాతరాజు తిరుపతి, బండి సురేష్, రమేష్, వీరన్న, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను నాయకులు సన్మానించారు. అన్నారపు రాజేందర్, పైళ్ల శాంతికుమార్, పెంట రవి, తదితరులు పాల్గొన్నారు.

నియామకం



మొగుళ్లపల్లి: జై గౌడ్ ఉద్యమ యువజన సంఘం మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడిగా పెద్దకోమటిపల్లి గ్రామానికి చెందిన బొమ్మ శ్రీకాంత్‌గౌడ్‌ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర రాజు గౌడ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడిగా నియమించినట్లు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం పెద్దలకు శ్రీకాంత్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మహదేవపూర్: మండల కేంద్రానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు తల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు బుధవారం పరామర్శించారు. లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పట్టణ అభివృద్ధికి కృషి

ములుగు: ములుగు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ నిధులతో కృష్ణాకాలనీ వెనుకాల చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఎంపీపీ వెంట సుధీర్‌యాదవ్, భూక్య మురళి, సంపత్, మొగిలి ఉన్నారు.

వివాదాల మధ్య ఆర్టీసీ బస్టాండ్‌లు

కాటారం: మండల కేంద్రంలో మంథని, మహదేవపూర్ వైపుగా ఆర్టీసీ బస్టాండ్‌ల నిర్మాణం కోసం కొన్ని సంవత్సరాల క్రితం పలువురు దాతలు భూమిని విరాళంగా ఇచ్చారు. అప్పట్లో ఆర్టీసీ ఆధ్వర్యంలో రెండు వైపుల ఆర్టీసీ బస్టాండ్‌లను నిర్మించి వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన బస్టాండ్‌లు ప్రారంభానికి నోచుకోకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి. కాగా, కొన్ని నెలల క్రితం ఆర్టీసీ అధికారులు మంథని వైపు గల బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టగా పలువురు తమ భూమి అని అడ్డుకోవడంతో ప్రయత్నాన్ని మానుకున్నారు. తదనాంతరం భూ విరాళంగా ఇచ్చిన వారి వారసులు, ఆర్టీసీ అధికారులు హై కోర్టును ఆశ్రయించగా మొదట భూమి తమదే అని అడ్డుకున్న వారికి కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. తిరిగి ఆర్టీసీ అధికారులు తమ వద్ద ఉన్న పత్రాలు సమర్పించడంతో ఆర్టీసీకి అనుకూలంగా కోర్టును తీర్పును ఇచ్చింది దీంతో ఎట్టకేలకు మంగళవారం నుంచి మంథని వైపుగల బస్టాండ్ నుంచి తాత్కాలికంగా బస్సుల రాకపోకలు సాగుతున్నాయి. ఆర్టీసీ తెచ్చిన కోర్టు ఉత్తర్వులపై తిరిగి భూమి తమకు సంబంధించినదే అని చెప్పుకొస్తున్న వారు కోర్టులో అప్పీలు చేసినట్లు సమాచారం.

మహదేవపూర్ వైపు గల బస్టాండ్ స్థలం వద్ద ఉద్రిక్తత..

మహదేవపూర్ వైపు గల బస్టాండ్ స్థలం పంచాయతీ రోజు రోజుకు ముదిరిపోతుంది. గతంలో భూమిని విరాళంగా ఇచ్చిన వారు కోర్టును ఆశ్రయించి స్టేటస్ కో ఆర్డర్ తెచ్చుకున్నారు. ఆర్టీసీ అధికారులు సైతం హై కోర్టును ఆశ్రయించి తమకు అనుకూలంగా స్టేటస్ కో ఆర్డర్ తీసుకొచ్చారు. కాగా ఆర్టీసీ అధికారులు కలెక్టర్‌తో పాటు పోలీస్ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసి బుధవారం బస్సులను నిలపడానికి ప్రయత్నం చేశారు. ఆర్టీసీ కరీంనగర్ డిప్యూటీ ఆర్ఎం రాంచందర్‌రావు, ఈఈ వెంకటేశ్వరరావు, కరీంనగర్, గోదావరిఖని, మంథని, భూపాలపల్లి డీఎంలు మల్లేశం, శ్రీనివాస్, ప్రతిమారెడ్డి బస్టాండ్ స్థలం వద్దకు చేరుకొని బస్టాండ్ స్థలంలో తాత్కాలిక సేవలను కొనసాగించేలా చర్యలు ప్రారంభించారు. అక్కడే ఉన్న భూమికి సంబంధించిన యజమానుల బంధువులు ఆర్టీసీ అధికారులను అడ్డుకొని వాగ్వివాదానికి దిగారు. సమాచారం అందుకున్న ఎస్సైలు శ్రీనివాస్, సుధాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువురిని శాంతింజేశారు. ఆర్టీసీ అధికారులు తెచ్చిన కోర్టు ఆర్డర్ సరిగా లేదని స్థలంలో బస్సులు ఆపడానికి వీలులేదని ఎస్సైలు ఆర్టీసీ అధికారులను వారించారు. శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు ఇక్కడి నుంచి వెళ్లాలని సరైన ఆర్డర్ తీసుకొస్తే తామే స్వయంగా ప్రొటెక్షన్ ఇస్తామని ఎస్సై శ్రీనివాస్ ఆర్టీసీ అధికారులకు తేల్చిచెప్పారు. ఆర్డర్ కాపీలో బస్సులు తిప్పడానికి ఎలాంటి అభ్యంతరాలు చెప్పొద్దని కోర్టు పేర్కొందని అయినప్పటికీ పోలీసులు సహకరించడం లేదని ఆర్టీసీ అధికారులు ఆరోపించారు.



ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతున్న ఎస్సైలు శ్రీనివాస్, సుధాకర్

బీఆర్ఎస్‌లోకి అహేరి మాజీ ఎమ్మెల్యే దీపక్!

కాళేశ్వరం: మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా అహేరి నియోజకవర్గంలో ఆదివాసీ విద్యార్థి సంఘటన పార్టీ మాజీ ఎమ్మెల్యే దీపక్ దాదా ఆత్రం బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం ఈనెల 5న మహారాష్ట్రలోని నాందేడ్‌లో బీఆర్ఎస్‌పార్టీ భారీ బహిరంగ సభలో కేసీఆర్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారని తెలిసింది. సుమారు ఆయన 500మంది నాయకులతో పార్టీలో చేరడానికి సిద్ధం అవుతున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఆయన హైదరబాద్‌లో సీఎం కేసీఆర్‌తో తన దగ్గరి నాయకులతో కలిసి చర్చించారు. గడ్చిరోలి జిల్లా అహేరి నియోజకవర్గంలో సగానికిపైగా తెలుగు వారే ఎక్కువ. తెలంగాణకు సరిహద్దుల్లో ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ వైపునకు అక్కడి నాయకుల దృష్టి సారించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఎన్సీపీ(నేషనల్ కాంగ్రెస్ పార్టీ) నుంచి ఎమ్మెల్యే ధర్మారావు భాబా ఆత్రం ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీపక్ పార్టీలో చేరికతో అక్కడి అధికార పార్టీతో పాటు ప్రస్తుత ఎమ్మెల్యేకు గట్టిపోటి ఇవ్వనున్నట్లు ప్రజల్లో చర్చమొదలైంది. ఆయన మంచిర్యాల జిల్లా చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో టచ్‌లో ఉంటూ పార్టీ కార్యాకలాపాల్లో పాల్గొంటున్నారు.



ఇటీవల సీఎం కేసీఆర్‌ను కలిసిన దీపక్‌దాదా ఆత్రం

ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరం



కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్టు సభ్యులు

కాళేశ్వరం: పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'దేవాలయాలే..ధ్యానాలయాలు' అనే ప్రాజెక్టు కార్యక్రమం ప్రాజెక్టు ఇన్‌చార్జ్ చింత అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కాళేశ్వరంలోని దేవస్థానం వసతి గృహంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. ధ్యానంతోనే సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందన్నారు. దేవాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గోదావరి తీరంలో, ఆలయ పరిసరాల్లో జంతు బలులు చేయరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ధ్యానం మానసిక ఒత్తిడిని దూరం అవుతుందన్నారు. పిరమిడ్ ట్రస్టు బ్రాహ్మణ రత్న మారం శివప్రసాద్, ట్రస్టు జిల్లా అధ్యక్షుడు ఎంఏ రహీం, పిరమిడ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అంతుల రమేష్‌బాబు, పిరమిడ్ సొసైటీ సభ్యులు రామకృష్ణ, విఠల్, గంధం రాజు, తిరుపతిరెడ్డి, లచ్చిరెడ్డి, ప్రవీణ్, కృష్ణవేణి, నవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం

టేకుమట్ల: భూలక్ష్మీ, మహాలక్ష్మీ, బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం గోపూజ, యాగశాల ప్రవేశం, మహాగణపతి పూజతో మొదలై పుణ్యాహవాచము, మృత్యకాపూజ, దీక్షాధారము, రక్షాబంధనము కార్యక్రమాలను అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. అలాగే యాగశాల ప్రవేశము ద్వారతోరణ పూజ, అంకురార్పణ అఖండ దీపారాధన, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహా, సర్వతోభద్ర మండలాది దేవతా ఆవాహన అనంతరం మధ్యాహ్నం కుండవాహన, అగ్నిప్రతిష్ఠాపనం, మంటప దేవతా హోమములు, విగ్రహాములకు పంచామృత, పంగవ్య, జలాధివాసాలు నిర్వహించారు. అనంతరం మంటప పూజ, హారతీ, తీర్థప్రసాదం వంటి కార్యక్రమాలతో మొదటి రోజు పూజలను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, సర్పంచ్ పొలాల సరోత్తంరెడ్డి, ఎంపీటీసీ ఆది రఘు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే చేసింది శూన్యం

మహదేవపూర్: మంథని ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు విద్యాభివృద్ధికి కోసం చేసింది శూన్యమని పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్టమధు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిణి రాకేష్‌లతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పుట్ట మధు మాట్లాడారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి పాలకులు చేసిన వైఫల్యాల మూలంగానే బహుజనులు వెనుకబడి పోయామని, ఇంకా ఎంతోమంది ఆకలితో కాలం వెల్లదీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పౌష్టికాహారంతో కూడిన ఆహారం లేకపోవడం మూలంగా ఎంతో మంది పేద బిడ్డలు బలహీనంగా తయారయ్యారని అన్నారు. పేద బిడ్డల ఆకలి తెలిసిన బిడ్డగా తమ వంతుగా ప్రభుత్వ కాలేజీల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం ప్రారంభిస్తున్న పుట్ట మధు

బీజేపీలో చేరిక

కాటారం: మండలంలోని ప్రతాపగిరికి చెందిన పలువురు బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో బుధవారం చేరారు. పార్టీలో చేరిన వారికి సునీల్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం బీజేపీ, ప్రధాని మోదీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, ఎంపీటీసీ ఉడుముల విజయారెడ్డి, ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, దోమల సమ్మయ్య, హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సునీల్‌రెడ్డి

చిరుధాన్యాలతో ఆరోగ్యం

చిట్యాల: మండలంలోని చల్లగరిగలో గల రైజింగ్ సన్ హైస్కూల్లో హార్వెస్ట్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆకుల రమేశ్ అధ్యక్షతన విద్యార్థులచే హార్వెస్ట్ ఫెస్టివల్లో ముందుగా విద్యార్థులు వివిధ రకాలైన విత్తనాలను, వాటి ప్రాముఖ్యతను తెలిపారు. రైతులు పండించిన పెసర, బబ్బెర, కందులు, గోధుమలు లాంటి ఎన్నో ధాన్యాలను మన ఆహార పదార్థంలో భాగంగా తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, జ్యోతి, వసంత, దివ్య, బాబు, రాజేశ్వరితో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెచ్‌ఎం రమేశ్

చెక్కు అందజేత

ములుగు: నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌కుమార్ అన్నారు. జిల్లాకేంద్రంలో బుధవారం అమ్మ కుటుంబానికి రూ.60వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయ్‌రాంనాయక్, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ ఆదిరెడ్డి, శానబోయిన అశోక్, వేల్పూరి సత్యం, రాజా హుస్సేన్, రాములు, రామల్‌నాయక్, చింతలపూడి నరేందర్‌రెడ్డి, నగేశ్, సాజిద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన



పూజల్లో పాల్గొన్న మహేశ్వర్‌రెడ్డి దంపతులు



పూజలు చేస్తున్న జెడ్పీచైర్మన్ మధు, నాయకులు



టేకుమట్ల: జలాభిషేకం చేస్తున్న భక్తులు

మల్హర్: మండలంలోని తాడిచర్ల ఓపెన్‌కాస్ట్‌లో నిర్మించిన నూతన దేవలాయాల్లో విగ్రహాల ప్రతిష్ఠపన, ధ్వజ స్తంభ ప్రతిష్ఠిమహోత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఏఎమ్మార్ కంపెనీ ఎండీ మహేశ్వర్‌రెడ్డి దంపతులు వేద పండితులతో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, శ్రీనరేంద్రీశ్వరస్వామి, శ్రీ నవదుర్గ, శ్రీ గణపతి, శ్రీ సుబ్రణేశ్వర, శ్రీ సాయినాథ, శ్రీ దత్తాత్రయ, శ్రీ ఆంజనేయస్వామి, నవగ్రహ, నందీశ్వర, సింహవాహన, నాగదేవతా సహిత, ధ్వజ స్తంభాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాజయ్య పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, మంథని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి హాజరైయ్యారు. వీరి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాష్‌రావు, నాయకులు రవి, యాదగిరిరావు, రాజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండలంలోని వెలిశాల శ్రీ శివకేశవ పురాతన ఆలయంలో మూడు రోజుల పాటు కొనసాగే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. వేద మంత్రోచ్చరణల మధ్య ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలను నిర్వహించి వీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతలపెల్లి విజయాస్వామిరావు, ఆలయ చైర్మన్ దామరవేని నారాయణరావు, ధర్మకర్తలు పింగిళి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కటంగూర్ రాంనర్సింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కేఎస్ఆర్ ట్రస్టు సభ్యులు ఉన్నారు.

జిల్లా సరిహద్దులు పరిశీలించిన డీఎస్పీ



మానేరును పరిశీలిస్తున్న డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి

మల్హర్: మల్హర్ మండలం తాడిచర్ల–పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి మానేరు జిల్లా సరిహద్దులను కాటారం డీఎస్పీ రాంమోహన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. అనంతరం తాడిచర్ల గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏఎమ్మార్ కంపెనీ బ్లాస్టింగ్ పరిశీలించి, వివరాలు సేకరించారు. ఈకార్యక్రమంలో సీఐ రంజిత్‌రావు, కొయ్యూరు ఎస్సై నరేశ్ పాల్గొన్నారు.